క్లుప్తంగా

భువనగిరి అడిషనల్ కలెక్టర్‌కు సన్మానం



పెర్కిట్: భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ కొంగి గంగాధర్‌ను నిజామాబాద్ జిల్లా దేవాంగ కమిటీ సభ్యులు మంగళవారం భువనగిరిలో మర్యాదపూర్వకంగా కలిశారు. దేవాంగ కులస్తుడైన కొంగి గంగాధర్ ఇటీవల భువనగిరి అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. దీంతో దేవాంగ విద్యా కమిటీ సభ్యులు గంగాధర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా దేవాంగ విద్యా కమిటీ అధ్యక్షుడు గూపాల వినాయక్, పసుపుల రఘునాథ్, కామని చంద్రమోహన్, పసుపుల భూమేశ్వర్, బొనికె రాము, కె మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని ఫిర్యాదు



భీమ్‌గల్: మండలంలోని బెజ్జోరాలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణను అరికట్టాలని ఎంపీపీ ఆర్మూర్ మహేశ్, జడ్పీటీసీ చౌట్‌పల్లి రవి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సన్న ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు తహసీల్దార్, ఎస్సైలకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బెజ్జోరాలోని రెండు ప్రాంతాల నుంచి కాంగ్రెస్ నాయకులు యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గున్నాల బాల భగత్, ఎంపీటీసీ సాయి ప్రసన్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

జలాల్‌పూర్‌లో పోచమ్మ పండుగ



వర్ని: మండలంలోని జలాల్‌పూర్‌లో మత్తడి పోచమ్మ పండుగను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు బోనాలను ఊరేగించి అమ్మవారికి సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామంలో ప్రతి ఏడాది పూజలు నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు.

ఫ్లెక్సీల ఏర్పాటు



రెంజల్: మండలంలో ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణాల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. మండలంలో 19 సీడ్ లైసెన్స్‌లు ఉండగా 7గురు డీలర్లు మాత్రమే వరి విత్తనాలను రైతులకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. విత్తనాలను కొనుగోలు చేసే రైతులకు అవగాహన కోసం ఫ్లెక్సీల్లో అవసరమైన సమాచారం అందించడం జరిగిందని వివరించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలను పాటించి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏఈవోలు రైతులతో సమావేశాలను నిర్వహించి అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు.

వాజిద్ సేవలు మరువలేనివి



మోర్తాడ్: యునాని ఆస్పత్రిలో 33 ఏళ్ల పాటు సేవలు అందించిన వాజిద్ సేవలు మరువలేనివని కమ్యునిటీ ఆస్పత్రి ఫార్మాసిస్ట్ ముక్క సంజీవ్ అన్నారు. మూడు దశాబ్దాల పాటు వాజిద్ ఆస్పత్రికి వచ్చిన రోగులకు ఎంతో సేవలు అందించారని తెలిపారు. మంగళవారం వాజిద్ ఉద్యోగ విరమణ సందర్భంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో వైద్య ఉద్యోగులు గంగాధర్, గౌతమ్, పద్మ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

మాక్లూర్: మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి పద్మ, ఎస్సై సుధీర్‌రావు ఎరువులు, విత్తనాల దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినా, లైసెన్స్ లేకుండా దుకాణాలు నిర్వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.



సర్కారు బడులకు కొత్త కాంతులు

ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న అధికారులు

రెంజల్: సర్కారు బడులను ఆదర్శంగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు. బడులు పునఃప్రారంభం నాటికి వంద శాతం పనులు పూర్తి చేసేలా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను నియమించిన ప్రభుత్వం బడుల్లో పనులకు అవసరమైన 10 శాతం నిధులను జాయింట్ ఖాతాలో జమచేసింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సర్కారు బడులను ఎంపిక చేసి అవసరమైన పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయించేందుకు విద్యా శాఖ దృష్టి సారించింది.

10 శాతం నిధుల సర్దుబాటు

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల మరమ్మతులు కరెంట్ ఏర్పాటు, బాలికలకు ప్రత్యేకంగా మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులకు పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. గ్రామంలోని మహిళా సంఘం అధ్యక్షురాలితో పాటు పాఠశాల హెడ్మాస్టర్ పేరున బ్యాంకుల్లో జాయింట్ ఖాతాలను తీయగా ముందస్తుగా ప్రభుత్వం 10 శాతం నిధులను వారి అకౌంట్లో జమచేసింది. వంద శాతం పనులను పూర్తి చేయాలనే లక్ష్యంగా అధికార యంత్రాంగం ప్రణాళిక చేయగా అప్పటి వరకు పనుల పూర్తి గగనమే అంటున్నారు. నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయించిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు లక్ష్యం చేరిన తర్వాత 3 శాతం ప్రోత్సాహకం అందించాలని అధికారులు ప్రోత్సహిస్తున్నారు.



రెంజల్ హైస్కూల్‌లో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి(ఫైల్)

ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిన ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కల్పించి గ్రామస్తుల సహకారంతో ముందుకు తీసుకెళ్లేలా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మూడు రోజుల క్రితం నియోజకవర్గంలోని పాఠశాలలను అధికారులతో కలిసి సందర్శించారు. గ్రామస్తుల భాగస్వామ్యంతో పనులు చేపట్టేలా ప్రయత్నించాలని అధికారులను ఆదేశించారు. సర్కారు బడుల్లో అత్యధిక శాతం పేద, మధ్య తరగతి విద్యార్థులే విద్యనభ్యసిస్తారని, కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా మంచి నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటారని తల్లిదండ్రులు పిల్లలను సర్కారు బడులకు పంపేలా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పాఠశాలలకు మంజూరైన నిధుల వివరాలు

మండలం	మంజూరైన నిధులు (లక్షల్లో)
రెంజల్	74.10
నవీపేట్	25.22
ఎడపల్లి	13.83
బోధన్ రూరల్	15.82
బోధన్ అర్బన్	22.00

ఘనంగా ఎన్టీఆర్ జయంతి





వర్నిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు   ముప్కాల్‌లో..

వర్ని/ బాల్కొండ/ రుద్రూర్/ నందిపేట్/ బోధన్ టౌన్: : వర్ని మండల కేంద్రంతో పాటు శ్రీనగర్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని టీడీపీ నా యకులు, కమ్మ సంఘం, బీఆర్‌ఎస్ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్, బజ్జ నాయక్, టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి విఠల్, బీఆర్‌ఎస్ నాయకులు సురేందర్ రెడ్డి, గోపాల్, గిరి పాల్గొన్నారు. ముప్కా ల్ మండల కేంద్రంలో ఎన్టీఆర్ జయంతిని అభిమా నులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముస్కు భూమేశ్వర్, కబడ్డీ గంగాధర్, ముస్కు నర్సయ్య పాల్గొన్నారు.

రుద్రూర్ మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని టీడీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షురు ఇందూర్ సాయిలు, కొర్వ దత్తు, మేక వెంకన్న, కొత్తపల్లి శివాజీ, నాగయ్య, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని మిర్జాపూర్‌లో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు, మండల ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు. నందిపేట మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షుడు ఆనంద్, జ్యోతినారాయణ, లక్ష్మీపతి, లక్ష్మీనారాయణగౌడ్, బత్తుల శేఖర్, షేక్‌గౌస్, క్రాంతికుమార్, నాగేశ్, పూర్ణ, దేవిదాస్, నడ్పి రాజన్న తదితరులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలో ఎన్టీఆర్ జయంతిని ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హన్మంత్‌రావు, గోపాల్ రెడ్డి, పల్లెంపాటి శివన్నారాయణ, రంగారావు, పావులూరి వెంకటేశ్వర్‌రావు, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కొరత లేకుండా చూడాలి

బాల్కొండ: ఖరీఫ్‌లో రైతులకు విత్తనాల కొరత లేకుండా చూడాలని మెండోరా ఎంపీపీ సుకన్య అధికారులకు సూచించారు. మెండోరా మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. జీలుగ విత్తనాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతుల డిమాండ్ తగ్గట్లుగా అందుబాటులో ఉంచాలన్నారు. కరెంట్ కోతలపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి తీర్మానం చేశారు. ఆనంతరం మండల అభివృద్ధికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సరస్వతి, కోఆప్షన్ సభ్యుడు బాబా, ఎంపీడీవో వనజ, తహసీల్దార్ సంతోష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

వ్యవసాయ క్షేత్రం సందర్శన



వేల్పూర్: అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రం ఫ్రెస్నో స్టేట్ యూనివర్సిటీ వ్యవసాయ క్షేత్రాన్ని బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సతీమణి నీరజారెడ్డితో కలిసి మంగళవారం సందర్శించారు. క్షేత్రంలో సాగవుతున్న స్వీట్‌కార్న్, పసుపు మొక్కజొన్న, బాదాం, పార్సీమోన్ పండ్ల తోటలను పరిశీలించారు. ఆధునిక పద్ధతుల్లో సాగు చేస్తున్న విధానాన్ని వ్యవసాయక్షేత్రం డీన్ విన్స్‌రోస్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట స్థానికురాలు క్యాండీస్, నరేశ్‌రెడ్డి ఉన్నారు.

సేవా దృక్పథం అభినందనీయం

• ఎంపీ ధర్మపురి అర్వింద్

ఆర్మూర్: ఈరవత్రి రాందాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిస్వార్థంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఎంపీ ధర్మపురి అర్వింద్ కొనియాడారు. ఆర్మూర్ పట్టణంలో ఈరవత్రి రాందాస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈరవత్రి రాజశేఖర్ కుటుంబ సభ్యులను ఎంపీ అర్వింద్ మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని వారు సన్మానించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. తనవంతు సహకారం అందిస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఆయన వెంట ఫౌండేషన్ ప్రతినిధులు కొక్కుల విద్యాసాగర్, శ్రీరాం సత్యనారాయణ, ప్రమోద్, జీవన్ తదితరులు ఉన్నారు.



ఎంపీ అర్వింద్‌ను సన్మానిస్తున్న రాజశేఖర్ దంపతులు

మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ పరిశీలన

భీమ్‌గల్: మండలంలోని ఐకేపీ కార్యాలయంలో నిర్వహిస్తున్న మహిళా శక్తి టైలరింగ్ సెంటర్‌ను ఐకేపీ సెర్ప్ డీఆర్డీవో సాయిగౌడ్ మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు దుస్తులు అందించాలనే ఉద్దేశంతో గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులతో యూనిఫాంలు కుట్టించాలనే ఈ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సకాలంలో యూనిఫాంలు అందించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో సంతోష్, ఏపీఎం రవీందర్, సీనియర్ సీసీ కుంట శ్రీనివాస్, నరేశ్, రఘుపతి, గంగ లలిత ఉన్నారు.



టైలరింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డీఆర్డీవో

కూలిన చెట్టు



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్ శివారులో పాత జాతీయ రహదారి 44 పక్కన ఉన్న చెట్టు ఈదురు గాలులకు సోమవారం రాత్రి నేల కొరిగింది. చెట్టు రోడ్డుపై అడ్డంగా పడడంతో వాహనదారు లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలిసిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఇకనై నా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్టును తొలగించేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

విత్తనశుద్ధిపై అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శృతి

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పసుపు రైతులకు విత్తన శుద్ధిపై మంగళవారం అవగాహన కల్పించారు. నిజామాబాద్ జీవ నియంత్రణ ప్రయోగశాల ఏవో శృతి విత్తన శుద్ధిలో భాగంగా పసుపు పంటలో ట్రైకోడెర్మ విరిడే అనే శిలీంద్రం వినియోగం, ఉపయోగంపై రైతులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. ట్రైకోడెర్మ విరిడే అనే శిలీంద్రం పసుపు పంటలో వచ్చే దుంపకుళ్లు, సోయాబీన్, మొక్కజొన్నలో వచ్చే ఎండు తెగులును మొక్క వేరు చుట్టూ వృద్ధి చెందకుండా చేసి తెగులును రానీయకుండా చేస్తుందని తెలిపారు. ఏఈవో రమేశ్, సొసైటీ చైర్మన్ దేవేందర్ పాల్గొన్నారు.

రైతులు విత్తనాల నాణ్యతను గుర్తించాలి



అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి పద్మ

మాక్లూర్: రైతులు విత్తనాల నాణ్యతను గుర్తించి లైసెన్స్ గుర్తింపు పొందిన దుకాణాల్లోనే ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయాధికారి పద్మ సూచించారు. మండలంలోని కింది తండాలో రైతులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కొందరు డీలర్లు అత్యాశతో కల్తీ విత్తనాలు, ఎరువులను అంటగడుతారని అలాంటి వారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. దుకాణదారుడి నుంచి కచ్చితంగా బిల్లు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెరిగిన వేతనాలు ఈ నెల నుంచి అమలు



సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశ్

వర్ని(చందూర్): బీడీ కార్మికుల నూతన వేతన ఒప్పందంపై జరిగిన చర్చలు సఫలమయ్యాయని, యాజమాన్యంతో జరిగిన ఒప్పందం ప్రకారం పెరిగిన వేతనాలు మే నుంచి అమలు అవుతాయని ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశ్ అన్నారు. చందూరు మండల కేంద్రంలోని బీడీ సెంట్రల్‌లో కార్మికులతో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన ఒప్పందాలను వెల్లడించారు. సంజీవ్, సాగర్, రాజమణి, విజయ, భారతి, ఉషారాణి, జ్యోతి, అనిత, అభిజ్ఞ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో ఉన్న తిరుమల కాలనీ ఎయిర్‌టెల్ సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపాలని తిరుమల కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మున్సిపల్ కమిషనర్ రాజుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. సెల్ టవర్ నిర్మాణంతో భవిష్యత్తులో కాలనీవాసులకు రేడియేషన్ ప్రభావంతో తీవ్ర అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందన్నారు. నిర్మాణ పనులు ఆపాలని కమిషనర్‌కు కోరారు. కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

మాక్లూర్: వ్యవసాయ పరపతి సంఘం పరిధిలోని రైతులకు సంఘ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని మంగళవారం నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో సభ్యులు తీర్మానం చేశారు. మండల వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వర్షాకాల పంట సీజన్ ప్రారంభమైనందున రైతులకు ఉపయోగపడే విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలన్నారు. గత పాలక వర్గంలో జరిగిన అవకతవకలతో సొసైటీ అస్తవ్యస్థంగా ఉన్నందున నూతనంగా నియమితులైన కార్యదర్శి విష్ణువర్ధన్, చైర్మన్ బూరోల్ల అశోక్ ప్రత్యేక శ్రద్ధతో గాడిలో పెట్టాలని డైరెక్టర్లు కోరారు. ఇదిలా ఉండగా విష్ణువర్ధన్ కంటే ముందు పని చేసిన కార్యదర్శి సంతోష్‌ను అకారణంగా ఎలా తొలగిస్తారని కల్లెడికి చెందిన కొందరు సొసైటీకి తరలి వచ్చారు. అసలు విషయం తెలుసుకుని సొసైటీ ప్రాంగణంలోనికి రాకుండానే వారు వెనుదిరిగారు.

పనులను వేగవంతం చేయాలి

బాల్కొండ: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా చేపడుతున్న పనులను వేగవంతం చేయాలని జెడ్పీ డిప్యూటీ సీఈవో, మెండోరా మండలం ప్రత్యేకాధికారి సుందరవరద రాజన్ అన్నారు. మెండోరా మండల కేంద్రంలోని పనులను మంగళవారం పరిశీలించారు. పనులు వేగవంతం చేసి, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవో వనజ, ఏపీఎం విక్రమ్‌రెడ్డి ఉన్నారు.

ట్రాన్స్‌కో డీఈకి వినతి

రుద్రూర్: విద్యుత్ సరఫరా లేక వేసిన నారుమళ్లు ఎండిపోతున్నాయని వెంటనే విద్యుత్ సరఫరాను కొనసాగించాలని కోరుతూ మండలంలోని రాణంపల్లి రైతులు ట్రాన్స్‌కో ఏడీ రవికుమార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఈదరు గాలులతో కూడిన వర్షం కురిసినందు వల్ల స్తంభాలు పడిపోయాయని మూడు రోజులుగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని రైతులు తెలిపారు. అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న రైతులు

నేడు మండల సర్వసభ్య సమావేశం

నందిపేట్: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వాకిడి సంతోష్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

పశువులకు టీకాలు



రుద్రూర్: మండల కేంద్రంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆవులు, గేదెలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. మరో రెండు రోజులు పాటు టీకాలు వేయనున్నట్లు సిబ్బంది తెలిపారు. పాడి రైతులు టీకాలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి సంతోష్ రెడ్డి, సిబ్బంది సాయిరాజ్, గంగారాం పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	ఫ్యూరియోసా (తెలుగు) - 12.25, రాజుయాదవ్ (తెలుగు) - 3.40, 6.20, 9.00
స్క్రీన్-3 –	లవ్‌మీ (తెలుగు) - 11.50, ఫ్యూరియోసా (తెలుగు) - 02.45, 6.00, 9.15
స్క్రీన్-4 –	లవ్‌మీ (తెలుగు) - 1.30, 4.25, 7.20, 10.15

మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు



పైపులైన్‌కు మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

వేల్పూర్: వేల్పూర్ నుంచి వెంకటాపూర్ వెళ్లేదారిలో లీకైన మిషన్ భగీరథ పైపులైన్‌కు అధికారులు మంగళవారం మరమ్మతులు చేపట్టారు. ఇటీవల ఈ పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి నీరంతా వృథాగా పోయింది. వెంకటాపూర్ వైపు కొత్తగా నిర్మించిన తారురోడ్డు కింద పైపులైన్‌కు లీకేజీ ఏర్పడడంతో రోడ్డు తవ్వడానికి ఆర్‌అండ్‌బీ అధికారుల అనుమతి తీసుకోవాల్సి వచ్చింది. దీంతో ఐదు రోజుల అనంతరం అనుమతి రావడంతో అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు.

పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



మోర్తాడ్: అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపికైన చోట చేపడుతున్న మరమ్మతులు, అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని డీఈవో దుర్గాప్రసాద్ సూచించారు. మండలంలోని తిమ్మాపూర్, పాలెంలో చేపడుతున్న పాఠశాలల మరమ్మతులు, అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. డీఈవో వెంట ఎంఈవో ఆంధ్రయ్య, ఉపాధ్యాయులు మగ్గిడి శంకర్, మగ్గిడి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు బద్దం రాజశేఖర్, కుంట రవి శంకర్ తదితరులు ఉన్నారు.

మురికి నీటిని తొలగించాలని వినతి

నవీపేట: మండల కేంద్రంలోని దర్యాపూర్ కాలనీలోని సాయిబాబా మందిరానికి వెళ్లే రోడ్డుపై మురికి నీరు పారుతోందని మాజీ వార్డు సభ్యులు నవీన్‌రాజ్, గుర్రం రవి, మూస, అర్జున్ తదితరులు కార్యదర్శి రవీందర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఆలయానికి వెళ్లే భక్తులకు ఇబ్బంది అవుతుందని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

మోడల్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటిన హర్షిణి



ఆర్మూర్: మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దొండి ప్రకాశ్, సునీత దంపతుల కుమార్తె దొండి హర్షిణి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించింది. 6వ తరగతి ప్రవేశానికి ఇటీవల నిర్వహించిన ప్రవేశ పరీక్షలో హర్షిణి 100 మార్కులకు గాను 90 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడంపై తల్లితండ్రులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.